నెల రోజులకే దెబ్బతిన్న సీసీ లైనింగ్

మొదటిసారి వచ్చిన నీళ్లకే దెబ్బతిన్న కాలువ.. స్పష్టంగా కనబడుతున్న నాణ్యతా లోపం

సిద్దన్నపేట ఎర్రకుంట వద్ద కుంగిపోయిన కాలువ సీసీ లైనింగ్

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని సిద్దన్నపేట ఎర్రకుంట వద్ద కాలువకు సీసీ లైనింగ్ పూర్తి చేసి నెల రోజులు కాకముందే కుంగి పోయింది. ఇటీవల మొదటి సారి వచ్చిన నీటికే కాలువ సీసీ లైనింగ్ పూర్తిస్థాయిలో కుంగిపో యింది. కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు చేప ట్టక పోవడంతోనే కాలువ దెబ్బతి న్నదని, అధికారుల పర్యవేక్షణ కరువైందని రైతులు ఆరోపిస్తు న్నారు. సిద్దన్నపేట గ్రామ శివారు లోని ఎర్రకుంట వద్ద నెల క్రితం సిద్దన్నపేట-పోరెడ్డిపల్లి కాలువ పనుల కోసం సీసీ లైనింగ్ పనులు చేపట్టారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు కాలువ సీసీ మరమ్మతులు వెంటనే చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

– నంగునూరు, ఫిబ్రవరి 13:

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నంగునూరు, ఫిబ్రవరి 13: మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని ఖాతా మహదేవస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు గురు వారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఉత్సవా లకు హాజరు కావాలని మాజీ మంత్రి హరీశ్ రావుకు ఆలయ కమిటీ చైర్మన్ సూర్యప్రకాశ్ ఆహ్వాన పత్రికను అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవా లకు ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీకి హరీశ్‌రావు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దశమంతరెడ్డి, ఏపీ రాములు, నాయకులు భగవాన్‌రెడ్డి, రాజయ్య, పరమేశ్వర్, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున, సంపత్, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, చైర్మన్



దుబ్బాకలో వధూవరులను ఆశీర్వదిస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి, బక్కి వెంకటయ్య

దుబ్బాక, ఫిబ్రవరి 13: దుబ్బాక నియోజక వర్గంలో గురువారం పలు వివాహ వేడుక లకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజర య్యారు. దుబ్బాక ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పండారి రాజ లక్ష్మణ్‌రావు కూతురు చందన వివాహ వేడుకకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా దుబ్బాక, చేగుంటలలో పలు వివాహాలకు ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

కూటిగల్ సమ్మక్క-సారలమ్మల గద్దెల వద్ద మొక్కులు చెల్లిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 13: ధూళి మిట్ట మండలంలోని కూటిగల్ సమ్మక్క-సారలమ్మల గద్దెల వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ సందర్భంగా మంద యాదగిరి మాట్లాడుతూ బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాలని, మూడోసారి కేసీఆర్ సీఎం కావా లని అమ్మవార్లకు మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూటిగల్ సమ్మక్క-సారలమ్మల గద్దెల వద్ద గతంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాలు అభివృద్ధి చెందాయని తెపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జీలు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, నిమ్మ రాజీవ్‌కుమార్ రెడ్డి, పుర్మ వెంకట్‌రెడ్డి, పచ్చిమడ్ల సతీశ్, సిద్దిరాములు, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరు పతిరెడ్డి, మాజీ సర్పంచ్ దోమ బాలమణిబా లకృష్ణ, నాయకులు దాసరం కనకయ్య తది తరులు పాల్గొన్నారు.

నీళ్ల తరలింపుపై స్పందించరా

మాట్లాడుతున్న శెట్టిపల్లి సత్తిరెడ్డి

చేర్యాల, ఫిబ్రవరి 13 : తపాస్‌పల్లి రిజర్వా యన్ నుంచి గోదావరి జలాలను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎలాంటి అనుమతి లేకుండా యథేచ్ఛగా తరలిస్తున్నా స్థానిక కాంగ్రెస్ నాయకులు స్పందించడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమా వేశంలో సత్తిరెడ్డి మాట్లాడుతూ చేర్యాల ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం నిర్మిం చిన తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి ప్రభుత్వ విప్ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ నాయ కులు చూస్తూ ఊరుకుంటున్నారని ఆరోపిం చారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నీటి తరలింపుపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు వెంటనే నీటి తరలింపును అడ్డు కోవాలని డిమాండ్ చేశారు. తపాస్‌పల్లి రిజ ర్వాయర్ పూర్తిస్థాయిలో నీటిని నింపి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలలోని అన్ని చెరువులను నింపేం దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల కోసం ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామన్నారు. సమావే శంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీం దర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్ తదితరులున్నారు.

సైబర్ నేరస్తులతో అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట టౌన్: ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 13: ప్రజలు సైబర్ నేర స్తులతో అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట వన్ టౌన్ ఎస్సై కనకయ్య గౌడ్ సూచించారు. సిద్ది పేట వన్‌టౌన్ పరిధిలో ఇందిరమ్మ కాలనీలో ఆయన గురువారం పర్యటించారు. ఈ సంద ర్భంగా కాలనీవాసులతో ఆయన మాట్లా డుతూ.. ప్రజల రక్షణలో సీసీ కెమెరాలు పాత్ర చాలా కీలకమని, కాలనీలో సీసీ కెమె రాలను బిగించుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శాంతియుత వాతావరణం అవసరం

సిద్దిపేట, ఫిబ్రవరి 13: స్థానిక ఎన్నికల సంద ర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండా లని, ఎన్నికలను అడ్డు పెట్టుకొని గొడవలకు పాల్పడవద్దని సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి సూచించారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎన్నికల వేళ గ్రామా ల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడా నికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల రక్షణకు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దు

మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 13: ప్రజలు మూఢనమ్మకా లను నమ్మకూడదని దుబ్బాక సీఐ శ్రీని వాస్ సూచించారు. గురువారం రాత్రి అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతె గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వ ర్యంలో కనువిప్పు కళా ప్రదర్శన నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ప్రజలు అనారోగ్యానికి గురైతే వెంటనే దవాఖానకు వెళ్లి వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. మూఢనమ్మకాలను నమ్ముతూ ఆర్థికంగా ఇబ్బందులు కొనితెచ్చుకొని ప్రాణా లను పోగొట్టుకోవద్దని సూచించారు. కార్యక్ర మంలో భూంపల్లి ఎస్సై హరీశ్, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

- అడిషనల్ డీఆర్డీఓ బాలకిషన్

ప్రజావేదికలో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీఓ బాలకిషన్

చిన్నకోడూరు, ఫిబ్రవరి 13: బిల్లుల చెల్లిం పుల్లో అవకతవకలకు పాల్పడితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అడి షనల్ డీఆర్డీఓ బాలకిషన్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సామాజిక తనిఖీలో భాగంగా నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథ కంలో మండలంలో 2023-24లో రూ. 5.42కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని తెలి పారు. మండలంలోని 25 గ్రామ పంచాయ తీల్లో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 5.2కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో రూ. 4.93కోట్ల పైచీలకు కూలీలకు చెల్లించినట్టు, రూ. 4.89కోట్లు మెటీరియల్‌కు చెల్లించినట్టు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వ ర్యంలో 25 గ్రామ పంచాయతీల్లో రూ.5.2కోట్ల పైచీలుకు అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. సమావేశంలో ఏపీడీ శ్రీనివాస్‌గౌడ్, జేక్యూసీ సంతోష్‌రెడ్డి, అమ్ము డుస్మాన్ ఆరిపుద్దీన్, ఎంపీడీవో జనార్ధన్, ఎంపీఓ సోమిరెడ్డి, ఏపీవో స్రవంతి, ఈసీ శివ కుమార్, ఎస్ఆర్పీ రవి, టెక్నికల్ అసి స్టెంట్లు, సీఓఎస్‌లు, పంచాయతీ కార్యద ర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళా కానిస్టేబుల్ మృతి

నివాళులర్పిస్తున్న సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్

చేర్యాల, ఫిబ్రవరి 13: చేర్యాల పోలీస్ స్టేష న్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వ హిస్తున్న స్వప్న(30) బ్లడ్ క్యాన్సర్‌తో హైద రాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులున్నారు. స్వప్న మరణవార్త తెలుసుకున్న పోలీస్ కమి షనర్ అనురాధ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ జనగామ జిల్లా బచ్చన్న పేట మండలంలోని లింగంపల్లి గ్రామానికి వెళ్లి ఆమె మృతదేహంపై పుష్పగుచ్ఛా ఉంచి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.30వేలను అందించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. స్వప్న మృతిచెందడం పట్ల మున్సిపల్ బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి తదిత రులు సంతాపం వ్యక్తం చేశారు.

బాధాకరం: సీపీ

సిద్దిపేట, ఫిబ్రవరి 13: యువ మహిళా కాని స్టేబుల్ స్వప్న అనారోగ్యంతో మృతిచెం దడం బాధాకరమని సిద్దిపేట సీపీ అనురాధ అన్నారు. కానిస్టేబుల్ అనారోగ్యంతో మృతి చెందిన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సీపీ కానిస్టేబుల్ స్వప్న కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదు

గాగిళ్లాపూర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై మహబూబ్

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 13: గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి యువత వెళ్లకూడదని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌లో సైబర్ నేరాలు, శాంతిభద్రతలపై గ్రామస్తులకు ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో గొడవలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 13: తల్లి మృతిచెంది, తండ్రి, కుమారుడు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆ కుటుం బానికి స్థానిక ఎంఈఓ, గ్రామస్తులు రూ. 5వేల ఆర్థిక సాయం గురువారం అంద జేశారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం లోని భూంపల్లి గ్రామానికి చెందిన అతికం బాలమణి-స్వామిగౌడ్ దంపతులు, కుమా రుడు భాను ప్రసాద్‌లు జీవిస్తున్నారు. బాల మణి అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 10న మృతిచెందగా, స్వామిగౌడ్ కొంతకా లంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుమారుడు భానుప్రసాద్ తన చదువును మానేసి ఆటో నడుపుతూ తండ్రిని పోషిస్తుం డగా, ఇటీవలే ప్రమాదవశాత్తు ఆటో బోర్లా పడి అతనికి నడుము విరిగింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందులను చూసి ఎంఈవో అంజా గౌడ్, స్నేహ మండలి సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు.

సమానత్వం కోసం సమరంచేద్దాం

మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నేతలు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 13: సమానత్వ సమా జం కోసం సమరం చేయాలని మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర నేతలు బాబు, మల్లికా ర్జున్, రాజన్, రవిబాబు అన్నారు. గురువారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో రాత్రి సమతామూర్తి సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 648వ జయంతి సంద ర్భంగా మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల ఆలో చన మార్గంలో మాదిగలు పనిచేస్తూనే వర్గీక రణ ఫలితాలను నేటి యువతరానికి అందేలే కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు మాదిగల హక్కుల సాధనకు నిరం తరం పోరుసలిపిన పెద్దలను సత్కరించారు. కార్యక్రమంలో భాస్కర్, గుర్రాల శ్రీనివాస్, యాదయ్య, రాజమల్లు, యాదగిరి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే జరిమానా

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

చెత్తను కాల్చుతున్న మహిళకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్దిపేట, ఫిబ్రవరి 13: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధిసామని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ అన్నారు. గురు వారం సిద్దిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆయన పర్యటించారు. ఓ మహిళ తన ఇంటి ఆవరణంలో చెత్తను కాల్చడాన్ని గమనించిన కమిషనర్ చెత్తను బహిరంగ ప్రాంతాల్లో చెత్తను కాల్చవద్దని హెచ్చరిం చారు. ఉదయాన్నే ఇంటింటికీ వచ్చే మున్సి పల్ చెత్త సేకరణ వాహనానికి చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వాలని మహిళకు సూచించారు. మరోసారి పునరా వృతమైతే జరిమానా విధిస్తామన్నారు. నీటి వృథా చేయవద్దని కోమటిచెరువు వద్ద మహి ళలకు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద గల ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వద్ద ఓ మహిళ చెత్తను ఇంటి ఆవరణలో వేయడం గమనిం చిన కమిషనర్ ఇలాంటి కమర్షియల్ వేస్ట్‌ను సాయంత్రం వేళలో వచ్చే బేసిల్ ఫౌండేషన్ వారికి మాత్రమే అందజేయాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వెంటనే నూతన గృహ నిర్మాణాలను నిలిపివేయాలని టీపీవో దేవరాజును ఆదేశించారు. మాం సంపై స్లాటర్ హౌస్‌లో వేసే ముద్రలేకపోవ డంతో మెదక్ రోడ్డులో మాంసం విక్రయదా రులకు జరిమానా విధించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట ప్రజాప్రతిని ధులు బింగి రాజేశం, నాయకం లక్ష్మణ్, అధి కారులు శ్రీనాథ్, దేవరాజు, రంగారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

చెరువు శిఖం కబ్జాపై విచారణ చేపట్టాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన గొర్లకాపరుల సంఘం ప్రతినిధులు

చేర్యాల, ఫిబ్రవరి 13: మండలంలోని కమ లాయపల్లి గ్రామ వగళరాయిను చెరువు శిఖంలోని భూమి కబ్జాపై వెంటనే విచారణ చేపట్టి కబ్జాకు పాల్పడినవారిపై చర్యలు తీసు కోవాలని కోరుతూ గ్రామ గొర్ల కాపరులు సంఘం ప్రతినిధులు గురువారం తహసీ ల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. చిట్యాలకు చెందిన పలువురు ఐదెకరాల చెరువు శిఖాన్ని చదును చేసి పొలం తయారు చేసినట్లు తెలిపారు. కార్య క్రమంలో యాదయ్య, బాలమల్లు, స్వామి, కనకయ్య, బీరయ్య, నర్సయ్య, ఒరుగంటి మల్లయ్య, రమేష్ తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

గజ్వేల్, ఫిబ్రవరి 13: పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు కోరారు. గురువారం గజ్వేల్ ఏటీవోకు వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్, జీపీఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పెమెంట్, సరెండర్ ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. బిల్లులు విడుదల చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అనంతరం సంఘం డైరీని ఏటీవో, ఎస్టీవోలకు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, విద్యాసాగర్‌లు పాల్గొన్నారు.

గద్దె కూల్చివేత

గజ్వేల్‌లో కూల్చివేసిన నిర్మాణంలో ఉన్న గద్దె

గజ్వేల్, ఫిబ్రవరి 13: పట్టణంలోని పిడిచేడ్ మార్గంలో ఎల్లమ్మ ఆలయం వద్ద అహల్య బాయి హోల్కర్ విగ్రహ ఏర్పాటు కోసం చేప ట్టిన నిర్మాణ గద్దెను గురువారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. పలువురు పట్టణ వాసులు గద్దె కూల్చివేతపై మున్సిపల్ కమిష నర్ నర్సయ్యను కలిసి కారణాలు తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నర్సయ్య మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుం డా విగ్రహాలను ఏర్పాటు చేయడంతో వాహ నదారులకు ముందు వచ్చే వాహనాలు కని పించకపోవడంతో ప్రమాదాలు జరుగుతు న్నాయన్నారు. నిబంధనల ప్రకారం విగ్రహా లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

భాస్కరరావుకు లక్ష్మీదేవి చిత్రపటాన్ని అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

వర్గల్, ఫిబ్రవరి 13: గ్రామీణ ప్రాంతాల ప్రజలు, రైతులకు మెరుగైన సేవలందించే దించేందుకే తున్కిఖల్సాలో తమ శాఖ ఉపకా ర్యాలయాన్ని అందుబాటులోకి తేవడం జరి గిందని యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు అన్నారు. గురువారం మండలంలోని తున్కిఖల్సాలో యూ నియన్ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించిన అనంతరం రైతులతో మాట్లాడారు. బ్యాం కుల ద్వారా సేవలను వినియోగించుకోవాలని, సకాలంలో రుణాలను తిరిగి చెల్లిస్తే బ్యాంక్ ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ గంగుమల్ల శ్రీనివా స్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ సందీప్, డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై సమావేశం

జగదేవపూర్, ఫిబ్రవరి 13: మండలంలోని ఆయా గ్రామాల్లో డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ వివరా లను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించినట్లు స్థానిక ఎంపీడీఓ యాదగిరి తెలిపారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఓటరు జాబితాపై అవగాహన కల్పించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కవిత శ్రీనివాస్‌రెడ్డి, భాజపా మండల శాఖ అధ్యక్షుడు అయిలయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్, సీపీఎం నాయకులు కృష్ణమూర్తి, మహేశ్, బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

గజ్వేల్, ఫిబ్రవరి 13: చికెన్, చికెన్ సంబం ధిత పదార్థాల విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమి షనర్ గోల్కొండ నర్సయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. పలు రాష్ట్రాల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకుందని, ఈ వైరస్ వేగంగా వ్యాపిస్తున్న కారణంగా ముంద స్తుగా ప్రజలు చికెన్ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

జాతీయ స్థాయి బాలికల కబడ్డీ జట్టుకు రాణి ఎంపిక

బొంగోని రాణి

గజ్వేల్, ఫిబ్రవరి 13: జాతీయ స్థా యి బాలికల కబడ్డీ జట్టుకు తొగుట మండలం వరదరా జుపల్లికి చెందిన బొంగోని రాణి ఎంపికయ్యారు. గత ఆరు సంవత్సరాలుగా అనేక రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నది. గతేడాది అక్టోబర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహ రించి మంచి ప్రతిభను కనబర్చడంతో అక్కడి రాష్ట్రస్థాయి క్యాంప్ ట్రయల్స్‌కు ఎంపికైంది. ఈనెల 12న జరిగిన జాతీయ స్థాయి ఫైనల్ ఎంపికలో రాష్ట్ర కబడ్డీ జట్టులో చోటు దక్కించుకుంది. ఈనెల 14నుండి 18వరకు హర్యానాలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొం టుంది. జిల్లా నుండి జాతీయ స్థాయిలో ఆడేందుకు చోటుదక్కించుకున్న రాణిని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, అధ్యక్షుడు సంతోష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్‌లు అభినందించారు.

ఘనంగా ఆంగ్ల దినోత్సవం

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 13: మద్దూరు మండలంలోని రేబర్తి హైస్కూ ల్‌లో సరోజినినాయుడు జన్మదినాన్ని పుర స్కరించుకొని ఆంగ్ల దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. సరోజినినాయుడు చిత్ర పటానికి హెచ్ఎం చంద్రభాను పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో అక్షిత(ప్రథమ), శ్రీవల్లి(ద్వి తీయ), ఉషశ్రీ(తృతీయ), వేణుగోపాల్(తృతీయ), క్విజ్ పోటీలలో అక్షిత టీం(ప్రథమ), పరశురాములు టీం(ద్వితీయ) బహుమతులను అందుకున్నారు.

స్వయంపాలన దినోత్సవం

మర్కూక్, ఫిబ్రవరి 13: మండల కేంద్ర మైన మర్కూక్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని గురువారం జరుపుకొన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠా లు బోధించారు. జిల్లా కలెక్టర్‌గా వెంకటే శ్‌గా, డీఈవోగా దివ్య, ఎంఈవోగా నవ్య, ప్రధానోపాధ్యాయులుగా సౌమ్య, ఉపాధ్యా యులుగా 40 మంది విద్యార్థులు వ్యవహ రించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు వెంకటేశ్, శ్రీనివాస్‌రావు, రమణా రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 13: మద్యం తాగి వాహనాలు నడిపిన మందుబాబులకు సిద్ది పేట కోర్టు జరిమానా విధిస్తూ గురువారం తీర్పును వెలువరించింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. ట్రాఫిక్ సర్కిల్ పరిధిలో సిబ్బందితో కలిసి నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తాలలో పాటు రాజీవ్ రహదారిపైన వాహనాలు తనిఖీ లను చేశామన్నారు. మద్యం తాగి వాహ నాలు నడుపుతున్న ఆరుగురు పట్టుబడ్డార న్నారు. ఈ మేరకు న్యాయమూర్తి కాంతా రావు ముందు హాజరుపరిచామన్నారు. విచారణ జరిపిన న్యాయమూర్తి వాహనదా రులకు రూ. 10వేల జరిమానా విధిం చారని తెలిపారు.

కోనేరు నిర్మాణానికి తీర్మానం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్ర వరి 13 : అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతెలో గురువారం మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి దేవాల యం ముందు కోనేరు నిర్మాణానికి, బొడ్రా యిని ప్రతిష్ఠించడానికి గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.